ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 09.05.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరింది. ప్రధానమంత్రి నరేంద్రమోది రేపు చివరి విడత ప్రచారం కోసం రాష్ట్రానికి రానున్నారు.
2. దేశంలో పేద ప్రజలు రాజ్యాంగం వల్లనే బలం పుంజుకున్నారని, ఇప్పుడు ఆ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లనూ రద్దు చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి ఆరోపించారు.
3. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు రాబోయే లోక్ సభ ఎన్నికలలో గెలుపు కోసం ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆరోపించారు.
4. ఈ నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో యువత తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు కోరారు.

CAMPAIGNING MODI

తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లోను, రోడ్ షోలలోనూ కార్నర్ మీటింగ్లలోనూ ముమ్మరంగా పాల్గొంటున్నారు. తుది దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది - రేపు తెలంగాణకు వస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు నారాయణపేటలో జరిగే ర్యాలీలో పాల్గొంటారు. తరువాత ఐదు గంటల పది నిమిషాలకు ఎల్బీ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించే ఎన్నికల భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు రేపు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎల్బీ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

డెస్క్

RAHUL GANDHI

దేశంలో పేద ప్రజలు రాజ్యాంగం వల్లనే బలం పుంజుకున్నారని, ఇప్పుడు ఆ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి ఆరోపించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఈరోజు కాంగ్రెస్ జన జాతర సభలో ప్రసంగిస్తూ ఆయన... మనందరికి విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు, ఇతర ప్రయోజనాలు రాజ్యాంగం ద్వారా వచ్చినవేనని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించడం ద్వారా రిజర్వేషన్ లను రద్దు చేసే ఉద్దేశం బిజెపికి ఉందని కూడా రాహుల్ గాంధీ ఆరోపించారు. కాంగ్రెస్ కనుక అధికారంలోకి వస్తే ఎస్.సి, ఎస్.టి., ఓబిసిలకు న్యాయం చేకూర్చేందుకు జనాభా గణన చేపడుతుందని చెప్పారు. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాట్లాడారు.

DESK

UTTAM

భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు లోక్ సభ ఎన్నికలలో గెలుపు కోసం ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు గాంధీభవన్ లో విలేకర్లతో మాట్లాడుతూ ఆయన...ఈ రెండు పార్టీలు కూడా ఎన్నికలలో గెలుపు కోసం మోసపూరిత వ్యూహాలను రచిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ఆవిర్భావంలో భారతీయ జనతా పార్టీ ముఖ్యపాత్ర పోషించలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కువుగా చేసిందేమీ లేదని విమర్శించారు. గత పదేళ్లలో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రజలకు తెలియజేయాలని కోరారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో బిజెపి 400 స్థానాలు గెలిచి, రిజర్వేషన్లను రద్దుచేసి, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ మతం ప్రాతిపదికన ఓట్లు సంపాదించాలని చూస్తోందని దీనివలన దేశ లౌకికతత్వం దెబ్బతిసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. ప్రజలు బిజెపి రాజకీయాలను వ్యతిరేకించి, బిజెపిని సవాలు చేసే దమ్మున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.

SDP

AMIT SHAH

కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి, అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా – రాయగిరిలో ఈరోజు బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ అమిత్ షా.... రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలేవీ నెరవేర్చలేదని ఆరోపించారు. తెలంగాణ నుంచి బిజెపిని 10 స్థానాల్లో గెలిపించాలని అమిత్ షా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

PTC/BGR

ఆదిలాబాద్ లోక్ సభ ప్రొఫైల్

రాష్ట్రంలోనే అత్యల్పంగా ఆదిలాబాద్ ST లోకసభ నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారు. దాదాపు పదహారున్నర లక్షలమంది ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలు పోటీ పడుతూండటంతో ఈ ఆదివాసీ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొందని మా విలేకరి రమాకాంత్ దేష్పాండే తెలియజేస్తున్నారు.

Voicecast:

అదిలాబాద్ ST నియోజక వర్గంలో ప్రధాన పార్టీలు BJP, BRS, కాంగ్రేస్ సీనియర్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. సభలు, సమావేశాలు, కార్నర్ మీటింగ్లు, మార్నింగ్ వాక్ లాంటి కార్యక్రమాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్దరణ, ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్, ఆదిలాబాద్ లో రైల్వే అండర్ పాస్, ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం లాంటి అంశాల ప్రచారంలో చర్చ జరిగింది. ఏజెన్సీ గ్రామాలకు రవాణా, తాగునీరు, విద్య-వైద్యం లాంటి అంశాలను అభ్యర్థులు ప్రచారంలో విస్తృతంగా ప్రస్తావించారు.

BRS మాజీ ఎంపి గొడెం నగేష్ BJP లో చేరి పోటికి దిగటంతో, నరేంద్ర మోదీ, అమిత్ షా సహా పలువురు పార్టీ అగ్రనేతలు నగేష్ తరఫున ప్రచారం చేశారు. కేంద్రంలో మరోసారి ఏర్పడే ప్రభుత్వానికి ఆదిలాబాద్ తోడ్పాటు అందించేలా కార్యకర్తలు కృషి చేస్తున్నారని నగేష్ చెప్పారు.

(SoundByte - నగేష్)

కాంగ్రేస్ అభ్యర్థి అత్రం సుగుణ తరపున కాంగ్రేస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజాతర సభలు నిర్వహించారు. మంత్రి సీతక్క సహా ఉమ్మడి జిల్లా కాంగ్రెసు

నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆరు గ్యారెంటీల అమలుతో ఓటర్లు తనను గెలిపిస్తారని ఆత్రం సుగుణ ధీమాగా ఉన్నారు.

(SoundByte – ఆత్రమ్ సుగుణ)

BRS అభ్యర్థి ఆత్రం సక్కు తరఫున పార్టీ అగ్రనేతలు K చంద్రశేఖర్ రావు, K తారక రామారావు నిర్మల్, బైంసా లలో రోడ్డు షోలు నిర్వహించారు. అన్ని శాసనసభ సెగ్మెంట్ లలో సుడిగాలి పర్యటనలు చేస్తూ.... రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వ వైఫల్యాలను ఆత్రం సక్కు ఎత్తి చూపుతున్నారు.

(SoundByte – ఆత్రం సక్కు)

ఇతర పార్టీలు, స్వతంత్రులు సహా మరో 9 మంది అభ్యర్థులూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

PTC ఆదిలాబాద్

KTR

ఈనెల 13 జరిగే లోక్సభ ఎన్నికల్లో యువత తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు యువతకు విజ్నప్తి చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ యువజన నాయకులతో ముచ్చటిస్తూ ఆయన... వరుస సెలవుల సాకుతో ఓటింగ్ కు దూరం కావద్దని కోరారు. ఐదు నెలల కాంగ్రెస్  పాలనపై యువత తమ తీర్పును ఓట్ల ద్వారా తెలుపాలని కోరారు. నీరు, విద్యుత్ వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ నాలుగు వాగ్దానాలను నెరవేర్చడంలోను, ఇతర రాష్ట్రాలకు పరిశ్రమలను తరలించడాన్ని అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవడంలోను విఫలమైందని ఆరోపించారు. బిజెపి వంటి మతతత్వ శక్తులను - కె.సి.ఆర్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్, హేమంత్ సురేన్, ఎమ్.కె.స్టాలిన్ వంటి నాయకులు మాత్రమే ఎదుర్కోగలరని రామారావు అన్నారు. డెస్క్

JOIN

బి.ఆర్.ఎస్ మాజీ నాయకుడు, అలాగే తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు శ్రీకాంతాచారి  తల్లి - శంకరమ్మ ఈ రోజు బి.ఆర్.ఎస్ పార్టీని వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - గాంధీ భవన్ కు ఆమెను ఆహ్వానించారు. భువనగిరి లోక్ సభ సీట్ ను తనకు ఇవ్వకపోవడంపై అసంతృప్తి చెందిన శంకరమ్మ - బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

DESK

NOMINATIONS

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నామినేషన్ల దాఖలు గడువు ఈరోజుతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభమవుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 13తో ముగుస్తుంది.

DESK

INTERMEDIATE

2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణలో ఇంటర్మీడియేట్ ప్రవేశ ప్రక్రియ ఈరోజు ప్రారంభమైంది. జూన్ 1వ తేది నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. ప్రైవేట్ కళాశాలలు ఇంటర్ ప్రవేశాల కోసం ఎలాంటి పరీక్ష నిర్వహించరాదని, అలా నిర్వహించే కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని శృతి ఓజా స్పష్టం చేశారు.

PN

ROHIT VEMULA

పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య కేసులో, లోతుగా విచారణ చేపట్టి, నిందితులను శిక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ పి హెచ్ డి కొనసాగిస్తున్న సమయంలో, యూనివర్సిటీ తనకు వ్యతిరేకంగా క్రమశిక్షణా చర్యలు తీసుకున్నందుకు కలత చెంది, జనవరి 2016లో రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు. రోహిత్ వేముల కుటుంబం - ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఈ కేసును దర్యాప్తు చేయవలసిందిగా ఒక వినతిపత్రాన్ని సమర్పించింది.

DESK

IFFCO

ఐదు లక్షల ఎకరాల విస్తృత ప్రాంతంలో డ్రోన్ల ద్వారా మందులు స్ప్రే చేసే ప్రక్రియను చేపట్టడానికి భారతీయ రైతుల ఎరువుల సహకార సంస్థ - IFFCO తో మారుట్ డ్రోన్స్ సంస్థ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ సహకారం ఎంతైనా అవసరం. ఈ ఒప్పందం కింద IFFCO - వ్యవసాయ ఉత్పత్తుల సంస్థ అభివృద్ధి చేసిన వ్యవసాయ పనిముట్లను ఉపయోగించేందుకు మారుట్ డ్రోన్స్ సంస్థ అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తుంది.

MSL



**AMIT SHAH:** Union home Minister Amit Shah said that the Congress party is trying to come to power by telling lies. Addressing a public Meeting of BJP at Rayagiri in Yadadri Bhuvanagiri district Amit Shah said the Congress has not fulfilled any of the promises made in the state. Amit Shah urged the people to give 10 MP seats to BJP from Telangana. He commented that present elections are being held between Vote for Jihad & Vote for Development. He assured that a